విశ్రాంత ఉద్యోగుల సంఘ కమిటీ ఏకగ్రీవం

మార్టూరు: మార్టూరు శాఖ విశ్రాంత ఉద్యోగుల సంఘం నూతన కమిటీని శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. స్థానిక శాంతర ఉద్యోగుల సంఘం కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో అధ్యక్షునిగా కొరిటాల రామారావు, ప్రధాన కార్యదర్శిగా మద్దుమాల శ్రీనివాస చిట్టిబాబు, కోశాధికారిగా పొందూరు దేవకి నందన వెంకటేశ్వరరావుతో పాటు ఇతర కార్యవర్గ సభ్యులతో సహా మొత్తం 13 మంది కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. ఎన్నికల అధికారులుగా యర్రగుంట కృష్ణమూర్తి, యువీ గోపాలరావు, ఎన్నికల పరిశీలకునిగా టి.మురళీధర్ రావు వ్యవహరించారు. నూతన కమిటీచే బాపట్ల జిల్లా శాఖ అధ్యక్షుడు రాహుల్ బాపయ్య చౌదరి, ప్రధాన కార్యదర్శి కరి కమలేశ్వరరావు, షేక్ కమాలుద్దీన్ తదితరులు ప్రమాణ స్వీకారం చేయించారు.

ఇంటర్‌లో విద్యార్థుల సత్తా



డి.సాహితి (465) కె.చంద్రిక (434) వై.జయదుర్గ (988) పి.యోగానంద్ (988) జే.పావనిశ్రీ (989) పి.సాయిహర్షిత రెడ్డి (465) బి.దీపక్ రెడ్డి (465)

చీరాల: శ్రీగౌతమి జూనియర్ కాలేజీ విద్యార్థులు ఇంటర్ ఫలితాల్లో విజయకేతనం ఎగురవేశారు. జూనియర్ ఇంటర్ ఎంపీసీలో డి.సాహితి, బి.పూర్ణ పృథ్వి 470 కి 465 మార్కులతో అగ్రస్థానంలో నిలిచారు. బి.శ్రీచంద్రిక, డి.గీతిక, ఎస్‌కె. రిజ్వానా, జె.చరిత, ఎస్.కౌషితసాయి నాగ 464 మార్కులు సాధించారు. జూనియర్ ఇంటర్ బైపీసీలో కె.చంద్రిక 434 మార్కులు, ఆర్.స్నేహిత 433 సాధించారు. అలానే సీనియర్ ఇంటర్ ఎంపీసీలో వై.జయదుర్గ, పి.యోగానంద్‌లు 1000 కి 988 మార్కులు సాధించారు. బైపీసీలో సజ్జా చైతన్యవాణి, డి.కమలకుమారిలు 1000 కి 982 మార్కులు సాధించారు. విద్యార్థులను మేనేజింగ్ డైరెక్టర్ ఎం.వెంకటేశ్వర్లు, అధ్యాపకులు అభినందించారు.

ఇంకొల్లు(చినగంజాం): పూసపాడు అడ్డరోడ్డు వద్ద గల డ్రీమ్జ్ కళాశాల విద్యార్థులు శనివారం విడుదలైన ఇంటర్ ఫలితాలలో విజయదుందుభి మోగించారు. ఇంటర్ మొదటి సంవత్సరంలో పిడవర్తి సాయి హర్షిత రెడ్డి, భవనం దీపక్ రెడ్డిలు 465 మార్కులు సాధించారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో జాగర్లమూడి పావని శ్రీ 989 మార్కులు సాధించింది. కళాశాల మేనేజింగ్ డైరెక్టర్ పేర్ని రాధాకృష్ణ మూర్తి, కరస్పాండెంట్ సతీష్ చంద్ర అభినందించారు.

వైఎస్సార్ సీపీ రాష్ట్ర విద్యార్థి విభాగం కార్యదర్శిగా రవికుమార్



మాచవరపు రవికుమార్

పర్చూరు(చినగంజాం): వైఎస్సార్ సీపీ రాష్ట్ర విద్యార్థి విభాగం కార్యదర్శిగా మాచవరపు రవికుమార్ నియమితులయ్యారు. ఈ మేరకు ఆయనకు అధిష్టానం నుంచి ఉత్తర్వులు అందాయి. రవి కుమార్‌కు జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ బాబుల్లా, పర్చూరు మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు కట్టా రత్నరాజు, నాయకులు గేరా స్వరాజ్ కుమార్, ఇస్సాక్, మైలా నాగేశ్వరరావు, బండి రాంబాబు, జూపూడి రోశయ్య తదితరులు శుభాకాంక్షలు తెలియజేశారు.

మహనీయుడు పూలే

బల్లికురవ: అణగారిన వర్గాల ఆశాజ్యోతి సామాజిక తత్వవేత్తగా మహాత్మా జ్యోతిరావు పూలే చరిత్రలో నిలిచారని ఎంఈవో 1,2 లు వస్త్రం నాయక్, రమేష్‌బాబు అన్నారు. పూలే జయంతి ఉత్సవాల్లో భాగంగా శనివారం చిన అంబడిపూడి ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు ఉపన్యాసం ఇవ్వటం, రోబిక్ ఇంటర్నేషనల్ గేమ్ పోటీలు నిర్వహించారు. విజేతలైన దీపిక, మాదురి హేమంత్, హర్షిత్ శ్రీప్రియ, గణేష్ కైలాష్ విష్ణు తదితరులకు బహుమతులు అందించారు. పెదఅంబడిపూడి ఉన్నత పాఠశాల హెచ్‌ఎం. జి. శివలింగారావు, విశ్రాంత హెచ్‌ఎం ఏ. నారాయణరావు, గుంటుపల్లి ప్రాథమిక పాఠశాల హెచ్‌ఎం, కోవూరి ఏడుకొండలు, సాఫ్ట్‌వేర్ ఇంజినీరు ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

రుణాల రికవరీలో ముందంజ

జె.పంగులూరు: జిల్లా స్థాయి స్త్రీనిధులు రికవరీలో, లోన్లు విషయంలో 2024-25 కి గాను పంగులూరు సత్తా చాటినట్లు నిలిచినట్లు ఏపీఎం ప్రసాద్ బాబు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. రూ. 5 కోట్లు స్త్రీనిధి లోన్లు ఇవ్వాల్సి ఉండగా రూ. 9 కోట్లు ఇచ్చినట్లు తెలిపారు. ఆదే స్థాయిలో రికవరీలో కూడా ఉన్నట్లు తెలిపారు. సిబ్బంది, వీవోఏల సమష్టి కృషే కారణం అని పీడీ శ్రీనివాసరావు అభినందించినట్లు తెలిపారు. స్త్రీనిధి మేనేజర్ శ్రీనివాసరావు, సీసీలు చంద్ర, సాల్మన్, సురేష్ ఉన్నారు.

వ్యక్తి ఆత్మహత్యాయత్నం

అద్దంకి రూరల్: కుటుంబ కలహాల నేపథ్యంలో ఒక వ్యక్తి కత్తితో తన చేతిపై కోసుకున్న సంఘటన శనివారం అద్దంకి పట్టణంలో చోటుచేసుకుంది. స్థానిక గరటయ్య కాలనీలో నివాసం ఉంటున్న సంజీవరావు కూలీ పనులు చేస్తుంటాడు. ఈ నేపథ్యంలో కుటుంబ సభ్యులతో గొడవపడి సమీపంలోని కాకానిపాలెం మండపం వద్దకు వచ్చి చేతిపై కత్తితో కోసుకున్నాడు. తీవ్రరక్తస్రావం అవటంతో స్థానికులు 108 వాహనంలో అద్దంకి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.